మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    ఎడిటర్ : నంద కిషోర్    సంపుటి : 08    సంచిక : 74    గురువారం 21 - 08 - 2025

మంత్రి టి.జి.భరతన్నకు మాట..రానివ్వను



8

## వన్ ఫ్యామిలీ.. వన్ ఎంట్రప్రెన్యూర్ మన లక్ష్యం: సీఎం చంద్రబాబు

- ఐటీతో కలిసి ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ ఎకానమీని సాధించాలని చెప్పుకొచ్చారు.
- పదేళ్లలో 11 నుంచి నాల్గోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం ఎదిగాం.
- హైదరాబాద్ నిర్మించిన చంద్రబాబుకు ఇప్పుడు అమరావతి నిర్మించే అవకాశం వచ్చిందని ఉద్ఘాటించారు.





మన గళం ,అమరావతి, : రాజధానిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించటం ఓ చారిత్రాత్మక క్షణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశానికి విలువైన సేవలు అందించిన పారిశ్రామిక వేత్త రతన్ టాటాను గౌరవించుకోవాలనే ఏపీ ఇన్నోవేషన్ హబ్‌కు రతన్ టాటా పేరు పెట్టామని ఉద్ఘాటించారు. అత్యంత నిరాడంబర పారిశ్రామిక వేత్తగా సంపద సృష్టించిన రతన్ టాటా, తన పేరుతో టాటా ట్రస్టు పెట్టి దేశ ప్రజలకూ సేవలందించారని నొక్కిచెప్పారు. గివ్ బ్యాక్ టు ది సొసైటీ అనే విధానాన్ని రతన్ టాటా అవలంభించారని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. రతన్ టాటా ఆలోచనలను భవిష్యత్ తరానికి అందించాలన్న లక్ష్యంతోనే ఆర్టీఐహెచ్‌ను ప్రారంభించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురంలోనూ దీనికి అనుబంధంగా కేంద్రాలు పనిచేస్తాయని వివరించారు. ఇవాళ(బుధవారం) అమరావతిలోని మయూరి టెక్ పార్కులో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఆర్టీఐహెచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్, మంత్రులు నారా లోకేష్ , నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కల్యాణి, అమర్ రాజా బ్యాటరీస్ చైర్మన్ గల్లా జయదేవ్, తదితరులు హాజరయ్యారు. ఆర్టీఐహెచ్‌లో వివిధ స్టార్టప్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు, టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ పరిశీలించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డును సీఎం చంద్రబాబుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు అందజేశారు.

2

## ఆశారాం బాపూకు బెయిల్ పొడిగింపు



మన గళంగాంధీనగర్: స్వయంప్రకటిత దేవుడు ఆశారాం బాపూకు మంజూరు చేసిన తాత్కాలిక బెయిల్‌ను గుజరాత్ హైకోర్టు

2

## రాష్ట్రాల బిల్లులను దీర్ఘకాలం నిలిపివేస్తే ఎలా?



మన గళం న్యూఢిల్లీ: రాష్ట్ర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులను గవర్నర్లు సుదీర్ఘ కాలం పాటు నిలిపివేయడం వల్ల తలెత్తే అసాధారణ పరిస్థితులకు పరిష్కారం ఏమిటి? అటువంటి వివాదాలు తమ ముందుకు వస్తే న్యాయస్థానాలకు ఉండే ఐచ్ఛికాలు ఏమిటని కేంద్ర ప్రభుత్వం, అటార్నీ

2

## టీడీపీ నాయకుల దోపిడీని అడ్డుకుంటాం :


- వైసీపీ మాజీ మంత్రి కాకాణి




మన గళం అమరావతి : ఏపీలో లిక్కర్‌కేసుతో పాటు మరో 6 కేసుల్లో రిమాండ్‌లో ఉన్న వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బెయిల్‌పై బుధవారం విడుదల అయ్యారు. దాదాపు 83 రోజుల పాటు వివిధ కేసుల్లో ఉన్న ఆయనకు అన్ని కేసుల్లో బెయిల్ మంజూరుకావడంతో నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై టీడీపీ, కూటమి నాయకులు అక్రమంగా కేసులు

2

## తిరుపతి వెళ్లే భక్తులకు అలర్ట్..



మన గళం తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానం నవంబర్ నెలకు సంబంధించిన దర్శన టిక్కెట్లు, సేవా కోటాలు, వసతి బుకింగ్‌ల ఆన్‌లైన్ తేదీలను విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే టీటీడీ షెడ్యూల్ ప్రకారం.. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాద పద్మారాధన సేవలకు సంబంధించిన ఆర్జిత సేవా టిక్కెట్ల కోటా ఆగస్టు 18న వెబ్‌సైట్ ద్వారా విడుదల చేశారు. భక్తులు ఇవాళ(ఆగస్టు 20) వరకు ఎలక్ట్రానిక్ డిప్ కోసం నమోదు చేసుకోవచ్చని తెలిపింది. విజయవంతమైన దరఖాస్తుదారులు ఇవాళ్టి(ఆగస్టు 20) నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు చెల్లింపును పూర్తి చేయాలని టీటీడీ పేర్కొంది. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత

2

## మోదీ స్వరాష్ట్రంలో దళితులపై వివక్ష..



మన గళం గాంధీనగర్: ప్రధాని నరేంద్ర మోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లో తరతరాలుగా దళితులపై కొనసాగుతున్న వివక్షకు ఎట్టకేలకు తెరపడింది. స్వాతంత్ర్యానంతరం 78 సంవత్సరాల తర్వాత గుజరాత్‌లోని ఓ గ్రామంలో ఓ దళిత కుటుంబానికి తమ స్వగ్రామంలోనే

2

## విశాఖలో లేడీ దొంగ హల్చల్.. కంట్లో కారం కొట్టి చోరీ..



మన గళం విశాఖ: ప్రస్తుత సమాజంలో.. ఏ పనిలో అయిన మగవాళ్ళకు ధీటుగా ఆడవారు తయారవుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. విద్యా రంగంలో కావచ్చు.. స్పోర్ట్స్‌లో కావచ్చు.. బిజినెస్‌లో కావచ్చు మేము ఏం తక్కువ కాదు అంటూ వారి ఉనికి చాటుకుంటున్నారు.

2

## రష్యా మీద ఒత్తిడి పెంచడానికే భారత్‌పై అదనపు సుంకాలు




మన గళం భారత్ పై విధించిన అదనపు సుంకాలపై యూఎస్ ప్రభుత్వం కీలక వ్యాఖ్యలు చేసింది. రష్యా మీద ఒత్తిడి పెంచడానికి భారత్ పై అదనపు టారిఫ్‌లు విధించామని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లివేట్

2

## ఆశారాం బాపూకు బెయిల్ పొడిగింపు

మొదటిపేజీ తరువాయి

మంగళవారం సెప్టెంబర్ 3 వరకు పొడిగించింది. ఆగస్ట్ 21న ముగియనున్న తాత్కాలిక బెయిల్‌ను సెప్టెంబర్ 3 వరకు పొడిగిస్తూ జస్టిస్ ఇలేష్ వోరా, జస్టిస్ పి.ఎం.రావల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది. ఆ తర్వాత కేసును విచారించనున్నట్లు ప్రకటించింది.మరో అత్యాచార కేసులో ఆశారాం దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను రాజస్థాన్ హైకోర్టు ఆగస్ట్ 29న విచారించనుంది. కోర్టు ఆదేశాల మేరకు సోమవారం ఆశారాం అహ్మదాబాద్‌లోని ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు సమాచారం. 2013 అత్యాచారం కేసులో దోషిగా తేలిన ఆశారాం బాపూకి గాంధీనగర్ కోర్టు జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే. వైద్యకారణాలతో ఆగస్ట్ 21 వరకు ఆశారాంకు మధ్యంతర బెయిల్‌ను పొడిగిస్తున్నట్లు గుజరాత్ కోర్టు గతంలో ఆదేశించింది. ఆరోగ్యం క్షీణిస్తున్నందున తాత్కాలిక బెయిల్ కోసం గుజరాత్ హైకోర్టును ఆశ్రయించవచ్చని జులై 30న సుప్రీంకోర్టు ఆదేశించింది.

## రాష్ట్రాల బిల్లులను దీర్ఘకాలం నిలిపివేస్తే ఎలా?

మొదటిపేజీ తరువాయి

జనరల్‌ను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలపడంలో గవర్నర్లతో పాటు తనకు సర్వోన్నత న్యాయస్థానం గడువును నిర్దేశించడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభిప్రాయాలను కోరిన అంశంలో రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు. ప్రజాప్రాధాన్యతతో ముడిపడిన న్యాయపరమైన అంశంపై అభిప్రాయం తెలపడానికి రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటయ్యింది. తొలుత తమిళనాడు, కేరళ రాష్ట్రాల అభ్యంతరాల విచారణ యోగ్యతను పరిశీలిస్తామని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంగా కేరళ తరఫున సీనియర్ న్యాయవాది కె.కె.వేణుగోపాల్ వాదనలు వినిపిస్తూ...రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించి పంపించిన బిల్లులకు సాధ్యమైనంత త్వరగా గవర్నర్లు సమ్మతి తెలపాలని రాజ్యాంగ అధికరణ 200 సూచిస్తోందన్నారు. పంజాబ్, తమిళనాడు, తెలంగాణ కేసుల్లో ఇప్పటికే సుప్రీంకోర్టు ఈ విషయాన్ని పలుమార్లు వివరించిందని తెలిపారు. తమిళనాడు వర్సెస్ ఆ రాష్ట్ర గవర్నర్ వివాదంలో నిర్ణీత గడువును నిర్దేశించిందని పేర్కొన్నారు. ఇలాంటి అంశాలను దీర్ఘకాలం అపరిష్కృతంగా ఉంచడం తగదన్నారు. అధికరణం 143 ప్రకారం ఇదే వివాదంపై రాష్ట్రపతి మళ్లీ అభిప్రాయం కోరడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వమే సుప్రీంకోర్టును న్యాయ సలహా కోరాల్సిందని తెలిపారు. మంత్రి మండలి సూచనల మేరకే రాష్ట్రపతి నడుచుకుంటారు కనుక దీనిని రాష్ట్రపతి అభిప్రాయార్థనగా పరిగణించడం సరికాదన్నారు. సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపిస్తూ... తీర్పును అదే న్యాయస్థానంలో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా గానీ అప్పీలు చేయరాదని తెలిపారు. ఇది న్యాయవ్యవస్థ నైతిక నిష్ఠను నాశనం చేస్తుందన్నారు. రాష్ట్రపతి అభిప్రాయార్థన సమర్థనీయం కాదన్న ఒక్క తీర్పును చూపాలని సీజేఐ జస్టిస్ గవాయ్ కోరారు. తమ ధర్మాసనం అభిప్రాయం మాత్రమే వెల్లడిస్తుందని, అది తమిళనాడు కేసు తీర్పుపై ఎలాంటి ప్రభావం చూపదని జస్టిస్ పి.ఎస్.నరసింహ పేర్కొన్నారు.

## మోదీ స్వరాష్ట్రంలో దళితులపై వివక్ష..

మొదటిపేజీ తరువాయి

క్షవరం చేయించుకునే అవకాశం లభించింది. బనాస్కాంఠా జిల్లాలోని అల్వాడా గ్రామంలో ఆగస్టు 7న ఈ చారిత్రాత్మక ఘటన చోటుచేసుకుంది. సామాజిక న్యాయం దిశగా తొలి అడుగు ఆ గ్రామంలో పడింది. 24 ఏళ్ల కీర్తి చౌహాన్ అనే రైతు కూలీ స్థానిక సెలూన్‌లో క్షవరం చేయించుకున్నాడు. ఆ గ్రామంలోని సెలూన్‌లో ఓ దళితుడికి క్షవరం చేయడం ఇదే మొదటిసారి. ఈ సందర్భాన్ని ఓ విజేయన ఘట్టంగా గ్రామంలోని దళితులు అభివర్ణించారు. అల్వాడా గ్రామంలో సుమారు 6,500 మంది పౌరులు నివసిస్తుండగా అందులో 250 మంది వరకు దళితులు ఉంటారు. తరతరాలుగా వీరికి గ్రామంలో క్షవరం చేయడానికి ఏ క్షురకుడు ఒప్పుకునేవాడు కాదు. దీంతో పక్క గ్రామాలకు వెళ్లి తమ కులాన్ని దాచిపెట్టి వీరు క్షవరం చేయించుకోవలసిన పరిస్థితి. ఈ వివక్షను స్వాతంత్ర్యం పూర్వం నుంచి తమ పూర్వీకులు ఎదుర్కొన్నారని, తాను, ఇప్పుడు తనతోపాటు తన పిల్లలు కూడా ఈ వివక్షనే అనుభవిస్తున్నామని 58 ఏళ్ల ఛగాజీ చౌహాన్ అనే దళితుడు తెలిపాడు. స్థానిక సెలూన్‌లో క్షవరం చేయించుకోవడాన్ని ఓ సాహసోపేత, భావోద్వేగ క్షణంగా కీర్తి చౌహాన్ వర్ణించాడు. గత 24 ఏళ్లలో మొట్టమొదటిసారి తన సొంత గ్రామంలో క్షురకుడి చేత క్షవరం చేయించుకోగలిగానని, తన సొంత గ్రామం తనను తమవాడిగా అంగీకరించినట్లు ఉందని అతను చెప్పాడు. సామాజిక కార్యకర్త చేతన్ దాభీ కొంతకాలంగా దళితుల పట్ల వివక్షను అంతం చేయాలని అగ్రవర్ణాల వారికి నచ్చచెప్పే ప్రయత్నం సాగిస్తున్నారు. అయితే చర్చలు విఫలం కావడంతో పోలీసులు, జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకుంది. గ్రామ పెద్దలతో చర్చించిన పోలీసు, జిల్లా అధికారులు ఎట్టకేలకు సమస్యను పరిష్కరించారు.

## రష్యా మీద ఒత్తిడి పెంచడానికే భారత్‌పై అదనపు సుంకాలు

మొదటిపేజీ తరువాయి

పేర్కొంది. రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం త్వరగా ముగియాలని ప్రజల నుంచి యూఎస్ పై ఒత్తిడి పెరుగుతోందని, ఈక్రమంలో రష్యా మీద ఒత్తిడి పెంచేందుకు మరో ప్రత్యామ్నాయం లేదని ఆమె ఓ ప్రకటనలో వెల్లడించింది.'రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య ఏండ్ల తరబడి సాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలని..ప్రజల నుంచి యూఎస్ ప్రెసిడెంట్ పై ఒత్తిడి పెరుగుతోందని, దీంతో ఇండియాతో పాటు పలు దేశాలపై సుంకాలు విధించాం. యుద్ధ విరమణకు కోసం, మరో నెలరోజుల్లో శాంతి చర్చల కోసం వేచి చూస్తామని' అని అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ..భారత్ ఆ దేశానికి ఆర్థికంగా సహకారం అందిస్తుందని ట్రంప్ ఆరోపించిన విషయం తెలిసిందే. దీంతో యూఎస్ కు వచ్చే భారత్ దిగుమతులపై 50శాతం టారిఫ్‌లు విధించారు. ఇటీవల అలాస్కాలో వేదికగా పుతిన్-ట్రంప్ భేటీ జరిగిన విషయం తెలిసిందే.

## వన్ ఫ్యామిలీ.. వన్ ఎంట్రప్రెన్యూర్ మన లక్ష్యం: సీఎం చంద్రబాబు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంగా ఏపీలో పనిచేయాలని నిర్ణయించుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో వన్ ఫ్యామిలీ వన్ ఐటీ ప్రొఫెషనల్ విధానంలో విజయం సాధించామని వెల్లడించారు. ఏపీలో 30 నుంచి 300 ఇంజనీరింగ్ కళాశాలలను కేవలం ఎనిమిదేళ్లలో స్థాపించామని గుర్తుచేశారు. ఐటీతో కలిసి ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ ఎకానమీని సాధించాలని చెప్పుకొచ్చారు. అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశాన్ని దేవుడు తనకు ఇచ్చారని ఉద్ఘాటించారు. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విప్లవాత్మక అంశాలుగా మారబోతున్నాయని వెల్లడించారు. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి అంతర్జాతీయ ప్రమాణాలు సాధించటంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం ఉంటేనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు సాధ్యమని ఉద్ఘాటించారు. అమరావతి ఆర్టీజిహెచ్‌కు అనుబంధంగా విశాఖపట్నం, రాజమహేంద్రవరం, అనంతపురం, తిరుపతిలలో ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు సీఎం చంద్రబాబు.

అదే టాటాల కల్చర్..

'రతన్‌టాటా చనిపోయాక రాజకీయ నాయకులు కంటే ఎక్కువగా ఇండస్ట్రియలిస్టులు వచ్చారు. అయితే ఏపీ నుంచి తాను, కేంద్రమంత్రి అమిత్ షా ఆ రోజు వెళ్లాం. రతన్ టాటా నాకు చాలా బాగా తెలుసు. వాళ్లు చాలా సింపుల్‌గా ఉంటారు. అదే టాటాల కల్చర్. ఒక రోజు ఆయన నా వద్దకు వచ్చారు... ఫలక్‌నామా ప్యాలెస్‌ను నిజాం నిర్మించారు. ఈ క్రమంలో రతన్ టాటా ఫలక్ నామా ప్యాలెస్ మాదిరిగా బెస్ట్ హెరిటేజ్ హోటల్‌ను రూపొందించారు. రతన్ టాటా దేశానికి ఎంతో ఆదాయం సృష్టించారు. హైదరాబాద్‌ను వదిలి రావడానికి నేడు ఎవ్వరూ ముందుకు రావడం లేదు. నాకు భగవంతుడు మరో అవకాశం అమరావతిని నిర్మించే అవకాశం ఇచ్చారు. 25ఏళ్లలో తెలుగు వారు అత్యధిక ఆదాయాన్ని విదేశాల్లో సంపాదించారు. డిజైన్‌లు అన్ని చేస్తున్నాం... అయితే ప్రొడక్ట్ మేకింగ్‌లో మాత్రం కొంత వెనుకబడుతున్నాం. అందరు రాజకీయ నాయకులు తమ జీవనం కోసం కూడా రాజకీయాలపై ఆధారపడతారు. అందుకే నేను హెరిటేజ్‌ను ఏర్పాటు చేశాం. రూ.5వేల కోట్ల ఇప్పుడు ఆ కంపెనీ టర్నోవర్. పదేళ్లలో 11 నుంచి నాల్గోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం ఎదిగాం. 24 గంటల్లో లక్షా 67 వేల మంది ఈ హబ్‌లో రిజిస్టర్ అయ్యారంటే ఎంతమంది ముందుకు వస్తున్నారో చూడాలి. ఉద్యోగాలు చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చేలా ఎదగాలి. గతంలో ప్రతి ఇంటినుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండేలా కృషి చేశాం. ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి వ్యాపారవేత్త రావాలి. రతన్‌టాటా ఆశయాలను సజీవంగా ఉంచాలన్నదే మా లక్ష్యం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ అనేది మన లక్ష్యం. అందరినీ ఇన్నోవేషన్ హబ్‌లో ఇంటిగ్రేట్ చేయాలని భావిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

రతన్ టాటా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పారిశ్రామికవేత్త: మంత్రి నారా లోకేష్

రతన్ టాటా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పారిశ్రామికవేత్త అని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాజకీయ నేతలకు ఇన్నోవేషన్‌కు సంబంధం ఏమిటని అందరూ ఆలోచిస్తారని అన్నారు. రాజకీయాల కంటే ముందు చంద్రబాబు ఓ ఔత్సాహిక పారిశ్రామిక వేత్త అని ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు మూడు కంపెనీలను ప్రారంభించారని.. అందులో విఫలం అయ్యారని గుర్తుచేశారు. చిత్తూరు జిల్లాలో పాల ఉత్పత్తిదారుల కోసం హెరిటేజ్ ప్రారంభించారని తెలిపారు. ఇప్పుడు మంచి టర్నోవర్‌తో వివిధ రాష్ట్రాల్లో హెరిటేజ్ పనిచేస్తోందని వివరించారు. గతంలో హైదరాబాద్ నిర్మించిన చంద్రబాబుకు ఇప్పుడు అమరావతి నిర్మించే అవకాశం వచ్చిందని ఉద్ఘాటించారు. గత ఐదేళ్ల బ్యాడ్ గవర్నెన్స్ హ్యాంగోవర్ నుంచి బయటకు వచ్చామని తెలిపారు. సీఎం చంద్రబాబు దార్శనికతతో ఆర్టీజిహెచ్ ప్రారంభించారని వెల్లడించారు. త్వరలోనే ఏపీ యావత్ దేశానికి ఇన్నోవేషన్ హబ్‌గా మారుతుందని నొక్కిచెప్పారు. ఏపీలో ఇన్నోవేషన్, బిజినెస్ స్టార్టప్‌ల కోసం రికార్డు స్థాయిలో 1,67,321 రిజిస్ట్రేషన్లు జరిగాయని తెలిపారు. 24 గంటల్లో ఈ స్థాయి రిజిస్ట్రేషన్లు జరగటంపై ఏపీ ఇన్నోవేషన్ సొసైటీకి గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించిందని మంత్రి నారా లోకేష్ తెలిపారు.

స్టార్టప్‌లకు ఎన్నో అవకాశాలు: టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్

స్టార్టప్‌లకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఇన్నోవేషన్ కేంద్రాల ద్వారా ఆరోగ్యం, డిఫెన్స్, వ్యవసాయం ఇలా వేర్వేరు రంగాల్లో పరిష్కారాలకు అవకాశాలు ఉన్నాయని టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇన్నోవేషన్ హబ్‌ల ద్వారా స్థానిక, ప్రాంతీయ, దేశీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పలు అంశాలకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఎన్నో ఆలోచనల సమాహారంగా ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మారుతుందని ఆశిస్తున్నానని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు తన దార్శనికతతో కొద్దిసమయంలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూపం ఇచ్చారని టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ పేర్కొన్నారు.

## టీడీపీ నాయకుల దోపిడీని అడ్డుకుంటాం :

పెట్టి జైలులో పెట్టారని, కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కక్షపూరిత రాజకీయాల్లో భాగంగానే తనపై కేసులు పెట్టారని ఆరోపించారు. సర్వేపల్లిలో టీడీపీ నాయకుడు సోమిరెడ్డి అవినీతికి అడ్డే లేకుండాపోయిం దని విమర్శించారు. ఈ దోపిడీని పోరాటం ద్వారా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. కేసులు కోర్టుల్లో ఉన్నందున తానేమి వాటిపై మాట్లాడడం భావ్యంకాదని అన్నారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి దుర్మార్గమని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

## విశాఖలో లేడీ దొంగ హల్చల్.. కంట్లో కారం కొట్టి చోరీ..

మగవాళ్లకు సమానంగా పనులు చేస్తూ.. దేనిలోనూ ఆడవారు తక్కువ కాదు అని నిరూపిస్తున్నారు. అయితే తాజాగా ఓ లేడీ కూడా మగవారితో పోటీ పడింది. పోటీ పడితే తప్పేంటి అంటారా... పోటీ పడింది.. చదువులోనో.. ఆటల్లోనో కాద్ అండీ.. దొంగ తనంలో. అవును దొంగ తనంలో.. మగ దొంగలకు పోటీ ఇద్దామనుకుందో ఏమో.. మగ దొంగల మాదిరిగా నేరాలకు ఒడిగడుతోంది.

విశాఖలో లేడీ దొంగ రెచ్చిపోయింది. లాసెన్స్ బే కాలనీలో ఇంటి ఆవరణలో కూర్చొని ఉన్న మహిళ కంట్లో కారం కొట్టి.. చేతికి ఉన్న బంగారు గాజులను లాక్కెళ్లింది. స్థానికులు పట్టుకుందామని ప్రయత్నం చేసిన వారి చేతికి చిక్కకుండా.. పరారయ్యింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అయితే.. పలు చోట్ల ఈ లేడీ దొంగ నేరాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పోలీసులు తెలిపారు. త్వరలోనే ఆమెను అరెస్ట్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మొదటిపేజీ తరువాయి

## తిరుపతి వెళ్లే భక్తులకు అలర్ట్..



బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకర సేవా టిక్కెట్లు రేపు(ఆగస్టు 21) ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయని చెప్పుకొచ్చింది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, అనుబంధ దర్శన స్లాట్ల కోటా విడుదల చేయబడుతుందని వెల్లడించింది.

కాగా, ఆగస్టు 23న అంగప్రదక్షిణం టోకెన్ల కోటా ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్లు ఉదయం 11 గంటలకు విడుదల చేయబడతాయని టీటీడీ తెలిపింది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు, సీనియర్ సిటిజన్లు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తులకు ఉచిత ప్రత్యేక దర్శన టోకెన్ల కోటా విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. నవంబర్ నెలకు సంబంధించిన స్పెషల్ ఎంట్రీ దర్శనం టికెట్ రూ.300 కోటా ఆగస్టు 25న ఉదయం 10 గంటలకు విడుదల అవుతుందని స్పష్టం చేసింది. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు వసతి కోటా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తుందని వివరించింది. భక్తులు తమ అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే అర్జిత సేవలు, దర్శన టిక్కెట్లు, వసతిని బుక్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తుంది.

మొదటిపేజీ తరువాయి

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## సీపీ రాధాకృష్ణన్ కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులు, సహాయ మంత్రులు, ఎన్డీఏ ఎంపీలు రాధాకృష్ణన్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ నాగరాజు అనంతరం రాధాకృష్ణన్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి గా ఎనికైన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులు పూర్తి చేయించండి



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : సీసీ రోడ్లు,డ్రైనేజీల పనులు త్వరగా పూర్తిచేయించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ కు సూచించారు. మాధవీ నగర్లోని తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. వివిధ సమస్యలపై ఎమ్మెల్యే... కమిషనర్ తో చర్చించారు. వర్షాలు కురుస్తున్నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తపై సూచనలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగళం వినిపించేందుకే ప్రెస్ క్లబ్

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రజల సౌకర్యార్థం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్త తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్ కార్యాలయం వద్ద ప్రెస్ క్లబ్ బోర్డ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రెస్ క్లబ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎంతో కాలంగా కర్నూల్లో ప్రెస్ క్లబ్ లేకపోవడం తో పాత్రికేయ మిత్రులు అనేక ఇబ్బందులకు గురవుతూ వచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుండి కర్నూలు కేంద్రానికి వస్తే పాత్రికేయులు రాత్రిపూట నివాసం ఉండేందుకు అతిథి గృహం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాత్రికేయ మిత్రులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాను సంప్రదించడంతో ప్రభుత్వ క్వార్టర్స్ కేటాయించడం జరిగిందన్నారు. త్వరలో ప్రారంభోత్సవ కార్యక్రమం కూడా చేపట్టబోతున్నామని ఆయన తెలిపారు . కార్యక్రమంలో కోశాధికారి భాస్కర్ , సీనియర్ పాత్రికేయులు సత్యనారాయణ, కరణ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఇంకెన్నేళ్లీ సమస్యలు





మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న పందిపాడు గవర్నమెంట్ కాలనీ ప్రజలు గత 20 సంవత్సరాలుగా సమస్యలతో సతమతం అవుతున్నారని, ఇంకెన్నేళ్లీ సమస్యలని సీపీఎం నాయకులు ప్రశ్నించారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఆ ప్రభుత్వం పేరు పెట్టుకుంటున్నారే తప్ప అక్కడ కనీస వసతులు కల్పించాలని ధ్యాస పాలకులకు లేదని విమర్శించారు. బుధవారం పందిపాడు గవర్నమెంట్ కాలనీలో సీపీఎం ప్రతినిధులు పర్యటించారు. సీపీఎం నగర కార్యదర్శి టి .రాముడు, జిల్లా కమిటీ సభ్యులు వై .నాగేష్, నగర కార్యదర్శివర్గ సభ్యులు కె .సుధాకరప్ప, నగర కమిటీ సభ్యులు ఎం. భాస్కర్, బీకే రామకృష్ణ, జె .శ్రీనివాసులు కాలనీ ప్రజలతో కలిసి కాలనీలో కలియతిరిగారు. ఈ సందర్భంగా టి. రాముడు మాట్లాడుతూ 2009వ సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ కృషి ఫలితంగా 52 ఎకరాలు సేకరించి 2500 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత సీపీఎం కృషి ఫలితంగా జిరాక్స్ ఇళ్ల పట్టాలు సాధించుకోవడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు కరెంటు ఇచ్చారు తప్ప ఆ కాలనీకి వెళ్లడానికి కనీసం మట్టి రోడ్డు కూడా వేయలేకపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్లు కాలువలు లేనందువల్ల వర్షం పడిందంటే కాలనీ బురదమయం అవుతోందన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు అయ్యన్న, మల్లేశ్వరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్ పై అవగాహన కల్పిస్తున్న అమెరికా అబ్బాయి

మన గళం, కర్నూలు సిటీ: అమెరికాకు చెందిన మణిదీప్ మువ్వల కర్నూలు లోని వివిధ విద్యా సంస్థలలో సీపీఆర్ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మణిదీప్ అమెరికా ఫ్రీడం హై స్కూల్లో 10వ తరగతి చదువుతున్నాడు. తండ్రిని ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవ చేయాలని తన మిత్రులతో కలిసి మెడ్ ఇంపాక్ట్ అనే నాన్ ప్రాఫిటబుల్ సంస్థ లో కో ఫౌండర్ గా ఉన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో కర్నూలులోని పలు విద్యాసంస్థల్లో సీపీఆర్ అంటే ఏమిటి... సీపీఆర్ ఎలా చెయ్యాలి... అనే అంశంపై సెమినార్ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీపీఆర్ గురించి సందేహాలు అడిగిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చి వారిని ఉత్తేజపరిచారు. మణిదీప్ సీపీఆర్ మీదే కాకుండా వివిధ ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం సీపీఆర్ మీద అవగాహన కల్పించి భవిష్యత్తులో మిగతా లైఫ్ సేవింగ్ స్కిల్స్ మీద అవగాహన కార్యక్రమాలు చేపడతాం అని తెలిపారు. డాక్టర్ కావడం తన లక్ష్యమని మణిదీప్ తెలిపాడు. అలాగే సామాజిక సేవ చేసి తన తండ్రి లాగా గుర్తింపు పొందాలనేది తన ఆశయం అని చెప్పారు. అతి చిన్న వయసులో సామాజిక సేవ చేయాలనే మణిదీప్ ఆలోచనకు విద్యా సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.




## చిన్న రాయనతిప్ప రిజర్వాయరును నింపాలి

మనగళం, కర్నూలు సిటీ : చిన్న రాయనతిప్ప రిజర్వాయర్ ను నింపి పంట కాలువలు ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, సహాయ కార్యదర్శి ఏ కృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం జలమండలి కార్యాలయ అధికారికి వారు వినతి పత్రం సమర్పించారు. ఏళ్ల క్రితం రిజర్వాయర్ నిర్మించినప్పటికీ ఏమాత్రం ఉపయోగం లేకుండా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా జనాన్ని కోట్ల రూపాయలు వృథా చేశారు తప్ప ప్రయోజనం శూన్యమని ఆందోళన వ్యక్తం చేశారు. గాజులదిన్నె ప్రాజెక్టు నుండి చిన్నరాయన తిప్ప రిజర్వాయర్ కు రెగ్యులర్ గా నీళ్లు నింపి పంటకాలువలు ఏర్పాటు చేసినట్లయితే కల్లూరు మండలం మొత్తం సస్యశ్యామలం కావడానికి అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ఆ దిశగా పాలకులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



మనగళం, కర్నూలు సిటీ : ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్యుడు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ అని సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని బాషా కొనియాడారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సెల్ ఫోన్లు అందుబాటులోనికి వచ్చిందంటే అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ గారి కృషి అని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ 1986 లో న్యూ నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందన్నారు. ఈ పాలసీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో తోడ్పడిందని, నవోదయ పాఠశాలలు స్థాపించి విద్యలో ఒక గొప్ప మార్పుకు కారణమైన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనయాడారు. అనంతరం స్థానిక సి క్యాంపు సెంటర్ నందలి రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్ సి బజారన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ ఈ లాజరస్, ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్యరాజు, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బొగ్గుల హైమావతి, కాంగ్రెస్ నాయకులు జి వెంకటస్వామి, షేక్ మాలిక్ బాషా, యం శివానంద్, రంగస్వామి , మహిళా కాంగ్రెస్ ఎస్ సలోమీ మొదలగువారు పాల్గొన్నారు.

## వీకర్ సెక్షన్ కాలనీలో కార్డెన్ సెర్చ్

మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూల్ నాల్గవ పట్టణ సీఐ విక్రమ సింహా, కర్నూలు సబ్ డివిజన్ సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది వీకర్ సెక్షన్ కాలనీ లో బుధవారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రౌడీషీటర్స్, అనుమానాస్పద వ్యక్తుల ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. కౌన్సిలింగ్ చేశారు. ఈ సంధర్భంగా కర్నూలు డీఎస్పీ అక్కడి ప్రజలతో మాట్లాడారు. కర్నూలు పట్టణంలో రాత్రి , పగలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఎక్కడైనా ఎవరైనా గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడితే వదిలి పెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాల్సిన భాద్యత ప్రజల పై ఉందన్నారు. పోలీసులకు సమాచారం అందిస్తే విచారణ చేస్తామన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు పిల్లలు అలవాటు పడితే కేసుల్లో ఇరుక్కొని జీవితాలు జైలు పాలై నాశనం చేసుకుంటారన్నారు. ఎవరైనా గంజాయి, సారా వంటివి విక్రయాలు చేసినా, గొడవలు పడినా పోలీసులకు దృష్టి కి తీసుకురావాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడినా , కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ లో కర్నూలు పట్టణ సీఐలు విక్రమసింహా, శ్రీధర్, శేషయ్య, పార్థసారథి, మహేశ్వరరెడ్డి, ఎస్సైలు , సిబ్బంది పాల్గొన్నారు.



## అంకితభావంతో వైద్య సేవలు అందజేయాలి



మనగళం, కర్నూలు సిటీ : ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందజేయాలని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల మినిస్ట్రీయల్ స్టాఫ్ తో సమీక్ష సమావేశం. ఐ.వి.ఆర్.ఎస్, సదరం , ఆర్టీఐ, మెడికల్ రీయంబర్స్మెంట్, కోర్ట్ కేసులు, మెడికల్ రికార్డ్ సెక్షన్ తదితర అంశాలపై ఆరా తీశారు. ఫైళ్లను పరిశీలించారు. ప్రభుత్వ పథకాల అమలు, అర్జీల పరిష్కారంలో పనితీరు మెరుగుపరుచుకుని బాధ్యతాయుతంగా పని చేయాలని ఉద్యోగులకు సూపరింటెండెంట్ సూచించారు. పీజీఆర్ఎస్ దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జ్ పీఎస్ఆర్ఎంఓ, డా.వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, ఆసుపత్రి ఏడి, మల్లేశ్వరమ్మ, ఏవో, శ్రీనివాసులు, అకౌంటెంట్, లతీఫ్ బెగ్, మరియు మినిస్ట్రీస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**– సర్వే కు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు రాకూడదు – జాయింట్ ఎల్పీఎం లను త్వరితగతిన పరిష్కరించాలి – జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



మనగళం, కర్నూలు సిటీ : అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో సబ్ కలెక్టర్, ఆర్డీవో లు, తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ లతో రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కి వచ్చే అర్జీలలో 80 నుండి 85 శాతం వరకు రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలే ఉంటాయన్నారు. ఇందులో ప్రధానంగా రీ సర్వే సమస్యలతో పాటు, సర్వేయర్ లు ఫీల్డ్ కు వెళ్లడం లేదని, చెప్పకుండా సర్వే చేస్తున్నారని, సర్వే చేసేందుకు డబ్బులు అడుగుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అలాగే ఐవీఆర్ఎస్ లో కూడా ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వస్తుందన్నారు. ఇప్పటికే 4,5 సార్లు చెప్పాము, ఇకపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఆర్డీఓ, కర్నూలు కార్యాలయం, సి.బెళగల్, గోనెగండ్ల, కోడుమూరు తహశీల్దార్ ల కార్యాలయాల పై ప్రజల నుండి వ్యతిరేక స్పందన వచ్చిందన్నారు. ఈ విధంగా ఎందుకు నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చింది అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఇప్పటినుండి ప్రతి శుక్రవారం నిర్దేశించిన మండలంలో గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ వేయించాలన్నారు. ఆర్ఓఆర్ అప్పీల్ లకు సంబంధించి గత రెండు నెలలో ఎన్ని పరిష్కరించారని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆరా తీశారు. కేవలం 4, 5 కేసులు పరిష్కరిస్తే సరిపోదని, ప్రతి శనివారం రెవెన్యూ కోర్టు నిర్వహించుకుని, ఆర్ఓఆర్ హియరింగ్ కేసులు పరిష్కరించాలన్నారు. జాయింట్ ఎల్పీఎం కు సంబంధించి పరిష్కార ప్రక్రియ నిదానంగా జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి హత్య అత్యాచారం లాంటి కేసుల్లో ఉద్యోగం తో పాటు, పెన్షన్, భూమి, ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగాలు ఇచ్చామని, పెన్షన్లు,ఇంటి స్థలం, భూమి ఇవ్వడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని కలెక్టర్ తహసీల్దార్లు ప్రశ్నించారు. ఈ అంశాన్ని మానవతా కోణంలో చూడాలని, ప్రతిపాదనలు పంపడంలో ఆలస్యం చేస్తే బాధితులకు నష్టం కలుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రెగ్యులరైజేషన్ స్కీం కింద అభ్యంతరాలు లేని ఆక్రమణలను క్రమబద్ధీకరించాలని, ఇవి పెండింగ్లో ఉండకూడదని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డిఓ లను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అజయ్ కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ స్థలంలో పార్క్ ఏర్పాటు చేయాలి

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగర పరిధిలోని 12వ వార్డులో వడ్డె గేరి ప్రాంతంలో సీపీఎం నాయకులు పర్యటించారు. నగర కార్యదర్శి రాజశేఖర్, నాయకులు మహమ్మద్ మూస, సిద్దయ్య, చాంద్ బాషా, వేణు, దేవ సహాయం తదితరులు వార్డు ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి స్కంద షాపింగ్ మాల్ పక్కన (ఒకప్పుడు చాన్ టాకీస్ పక్కన) డబరా వీధుల మధ్య మున్సిపాలిటీ స్థలము ఉందన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం ఆ స్థలాన్ని తమకు కావలసిన వ్యక్తులకు ఇవ్వాలనుకున్నారని ఆరోపించారు. డబురా వడ్డగేరి, కడక్ పుర ప్రాంతం ప్రజలకు పిల్లలు, పెద్దలకు అహల్లాదకరమైన స్థలం ఎక్కడా లేదన్నారు. ఆ స్థలం చాంద్ టాకీ స్ కట్టినప్పటి నుండి పెద్ద గుంత గా ఉండేదని, చాంద్ టాకీస్ ను పడగొట్టి కాంప్లెక్స్ కట్టడం వలన వేస్టేజ్ అంతా గుంతలో వేసి పూడ్చి వేయడం జరిగిందన్నారు. పూర్తి వేసిన తరువాత అందరి కళ్ళు దానిపై పడ్డాయని, రాజకీయ నాయకులు తన అనుయాయులకి కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి పార్కును తయారు చేయాలని కోరారు.



# సమస్యల పరిష్కారమే లక్ష్యం

**– వచ్చే వారం నుండి "పల్లెకు పోదాం" కార్యక్రమం – జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



మనగళం, కర్నూలు సిటీ : గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారం నుండి "పల్లెకు పోదాం"వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, పల్లెలను బాగు చేయాలన్న సత్సంకల్పంతో అధికారులు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం ఉదయం సునయన ఆడిటోరియంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. పల్లెకు పోదాం కార్యక్రమం నిమిత్తం నియమించిన 80 మంది స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలలో ఒకసారి పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముందు రోజు రాత్రి మాత్రమే ఏ గ్రామానికి వెళ్లాలి అనే సమాచారాన్ని అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఉదయం 8:30 గ్రామానికి చేరుకొని ఆ గ్రామానికి సంబంధించిన పాఠశాలలో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలవుతున్నాయి, అర్హులు ఎవరైనా మిస్ అవుతున్నారా, పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లు హాస్పిటల్, హాస్టల్ తదితరాల పనితీరు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ మేరకు అన్ని శాఖలకు సంబంధించి చెక్ లిస్ట్ లాగా ప్రొఫార్మాలు తయారు చేశామని, ఆయా గ్రామాల్లో ఉన్న సమగ్రమైన పరిస్థితులన్నీ ఆ ప్రొఫార్మాలో పొందుపరచాల్సి ఉంటుందన్నారు. ప్రొఫార్మా లను సాఫ్ట్వేర్ లో రూపొందించామని, గ్రామాలను విజిట్ చేసిన తర్వాత ఇందులో వివరాలను అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తదుపరి ఈ సమస్యలను పరిశీలించి ఆయా శాఖల ద్వారా తగిన పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. తహసీల్దార్లు ఎంపీడీవోలు తమ తమ టీములతో స్పెషల్ ఆఫీసర్ వెంట వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా గ్రామాలకు మంచి చేయాలన్న సంకల్పంతో చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, జెడ్పి సిఈఓ నాసర రెడ్డి , డి టి సి శాంత కుమారి , పిడి హౌసింగ్ చిరంజీవి, , డి పి ఓ భాస్కర్, ఎస్ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ నాగేశ్వరరావు, ఎస్ ఈ పి ఆర్ మద్దన్న,సి పి ఓ,జె డి అగ్రికల్చర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మనగళం, కర్నూలు: జిల్లాలో యూరియా పంపిణీ సక్రమంగా జరిగేలా తహసీల్దార్ లు చర్యలు తీసుకోవాలని, అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. బుధవారం ఉదయం సునయన ఆడిటోరియం లో రెవిన్యూ అధికారుల సమావేశం లో యూరియా పంపిణీ పై జిల్లా కలెక్టర్ తహసీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మీ మండలాలలో రైతు సేవా కేంద్రాలలో,పాక్స్ ( ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలు), ప్రైవేటు ఎరువు ల దుకాణాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రైవేటు దుకాణాలలో రెవెన్యూ సిబ్బందిని ఉంచి, రైతులకు యూరియా అధిక ధరలకు కాకుండా నిబంధనల మేరకు ఉన్న ధర లకు మాత్రమే విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే లింకేజీ పెట్టి, ఇవి కొంటేనే యూరియా ఇస్తామన్న వారిపై కేసులు నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా ను బ్లాక్ మార్కెటింగ్, ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారా, ఇతర ప్రాంతాలకు లేదా ఇతర రాష్ట్రాలకు రవాణా చేయబడుతుందా అన్న విషయాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. కౌతాళం, పెద్ద కడుబూరు, హొళగుంద మండలాలలో యూరియా పంపిణీ పై వచ్చిన ప్రతికూల వార్తలపై కలెక్టర్ ఆయా మండలాల తహసీల్దార్లతో ఆరా తీశారు. ఈ అంశంపై నివేదికను పంపించాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

# సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్




మనగళం, కర్నూలు సిటీ : స్థానిక జిల్లా కోర్టు లోని న్యాయ సేవ సదన్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో పోలీసులు, బ్యాంక్, భూసేకరణ ఇతర సంబంధిత అధికారులతో సెప్టెంబర్ 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కోర్టులలో పెండింగ్ ఉన్న రాజీ కాదగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు మరియు మోటార్ ఆక్సిడెంట్, సివిల్ కేసులను, భూ సేకరణ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు. ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లా పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# నగర సమగ్ర ప్రగతే లక్ష్యం

**– నగరపాలక సంస్థ మేయర్ బి.వై. రామయ్య**
**– రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు స్థాయి సంఘం పచ్చజెండా**



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగర సమగ్ర ప్రగతే లక్ష్యంగా అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ మేయర్ బి.వై. రామయ్య అన్నారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. మొత్తం 12 తీర్మానాలు, రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ పి.విశ్వనాథ్, సభ్యులు మునెమ్మ, షేక్ అహ్మద్, నారాయణ రెడ్డి, సాంబశివరావు, వై.వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేలు, అకౌంట్స్ ఆఫీసర్ చుండి, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ మంజూరు బాష, సినియర్ అసిస్టెంట్ జిఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆమోదించిన తీర్మానాలు:

నగరంలో చెత్తాను సేకరించి గార్గేయపురం డంప్‌యార్డుకు తరలింపునకు మూడు నెలల పాటు 10 అద్దె ట్రాక్టర్లను తీసుకొనుటకు రూ.41.86 లక్షలు కేటాయించారు. వీధి శునకాల కొరకు శివారు ప్రాంతాల్లో డాగ్ షెల్టర్ ఏర్పాటుకు, వాటి సంరక్షణకు అవసరమైన ఖర్చును చేయుటకు ఆమోదం తెలిపారు. 27వ వార్డు శ్రీరామ కాలనీలో రూ.48.90 లక్షలతో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మూడు కేటగిరీల నాన్-పబ్లిక్ హెల్త్ వర్కర్లకు రూ.3,000 ల చొప్పున వేతన పెంపు నిధులను సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం తెలిపారు. 39వ వార్డు అంబేద్కర్ కాలనీ, సోనియా గాంధీ కాలనీల్లో రూ.36 లక్షలతో సిసి రహదారులు, డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 19వ వార్డు టైపిస్ట్ కాలనీ, చంద్రశేఖర్ నగర్ నందు సిసి రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు కేటాయించారు. 28వ వార్డు లక్ష్మీపురం నందు రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ.40 లక్షలు కేటాయించారు. 26వ వార్డు విఠల్ నగర్ నందు రూ.49.50 లక్షలతో సిసి రహదారి, డ్రైనేజీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. 37వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ ట్యాంకు నుండి అశోక్ కోడుమూరు రోడ్డు వరకు పైప్‌లైన్ నిర్మాణానికి రూ.48 లక్షలు కేటాయింపు. ప్రధాన కూడళ్లలో ఎల్ఈడి డిస్ప్లేలను ఏర్పాటుకు రూ.30 లక్షలు కేటాయించారు. నగర సరిహద్దుల్లో స్వాగత ఆర్చుల ఏర్పాటుకు రూ.30 లక్షలు కేటాయించారు. 50వ వార్డు సంకల్ బాగ్ నందు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ.49.95 లక్షలు కేటాయించారు.

# ఆరుగురు చిన్నారులు మృతి చెందడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి టీజీ భరత్

మనగళం, కర్నూలు జిల్లా ఆస్పరి మండలంలోని చిగిలిలో నీటి కుంటలో పడి ఆరుగురు చిన్నారులు మృతి చెందడంపై రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఐదవ తరగతి చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ఆడుకుంటూ నీటికుంటలో పడి మరణించడంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలి



మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్రంలో కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు లీడ్ బ్యాంక్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం మాట్లాడుతూ జిల్లాలో వేలాదిమంది కౌలు రైతు ఉన్నారని, పంట రుణాలు ఇవ్వకుండా బ్యాంకు అధికారుల పదేపదే తిప్పుతున్నారని ఆరోపించారు. లీడ్ బ్యాంకు ఆదేశాల ప్రకారం రైతులకు, కౌలు రైతులకు రెండు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని పదేపదే బ్యాంకు మేనేజర్లకు చెప్పిన మేనేజర్లు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, రబియా తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

హృదయ నేత్రి మాలతీ చందూర్

ప్రపంచం గర్వించదగ్గ తెలుగు స్త్రీవాద రచయిత్రి మాలతీ చందూర్. చదువు ఎక్కువగా చదువక పోయినా, తెలుగు భాషకు, తెలుగు మహిళకు పట్టాభిషేకం చేసి, సాహిత్య అకాడమీ బహుమతి గ్రహీతగా గుర్తింపు పొందిన ప్రతిభాశాలి. రచయిత్రిగా, కాలమిస్టుగా, 1950ల నుండి దాదాపు మూడు దశాబ్దాల పాటు తెలుగువారికి ఆమె సుపరిచితం. మాలతీ చందూర్ (1930 – ఆగష్టు 21, 2013) కృష్ణా జిల్లా లోని నూజివీడులో 1930 లో జన్మించారు. ఊర్లో ఉయ్యూరు రాజావారి దివాణం పక్కనే ఎస్ఆర్ఆర్ పాఠశాలలో 8వ తరగతి వరకు ఎస్ఎస్ఆర్ పాఠశాలలోనే చదివారు. 8వ తరగతి పూర్తి కాగానే ఏలూరు వెళ్ళి, అక్కడ వారి మామయ్య (చందూర్) ఇంట్లో ఉండి చదువు కున్నారు. ఏలూరు లోని వల్లూరు సెయింట్ థెరిస్సా స్కూల్లో ఇంగ్లీషు మీడియంలో చేరారు. అప్పుడు చందూర్ గారి ద్వారా డి.కామేశ్వరి, ఆనందా రామం, అరవిందా చారి, సక్కుబాయి వంటి వారితో పరిచయం ఏర్పరుచు కున్నారు. ఏలూరులో వారున్న ఇంటికి దగ్గరగా 'కథావీధి' అనే సాహిత్య పత్రిక ఉండేది. అక్కడికి శ్రీశ్రీ, విశ్వనాథ సత్యనారాయణ, కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు, వెంకటచలం, కావలి లక్ష్మీనరసింగం మొదలైన వారు వచ్చేవారు. 1947లో ఆమె, తన మేన మామ ఎన్. ఆర్. చందూర్ రచయిత, జగతి పత్రిక సంపాదకులు)ను వివాహం చేసుకున్నారు. మద్రాసు చేరుకుని, జార్జిటాన్‌లో అద్దె ఇంటిలో ఉంటూ, మద్రాసులో ప్రైవేటుగా ఎస్ఎస్ఎల్‌సి పూర్తి చేశారు. 1949లో వారి రచనా వ్యాసంగం ప్రారంభించారు. అప్పట్లో రేడియోలో ఆమె రచనలను చదివి వినిపించేవారు. ఆ రోజుల్లో ఎగ్మూర్‌లో ఉన్న రేడియో స్టేషన్‌కు వెళితే ఒక సాహితీ సభకు వెళ్ళిన అనుభూతిని పొందేవారు. అక్కడే ఆచంట జానకిరాం, బుచ్చిబాబు, జనమంచి రామకృష్ణ, పి.వి.రాజమన్నార్, ముని మాణిక్యం నరసింహారావు వంటి వారిని దగ్గరగా గమనించే అవకాశం ఆమెకు కలిగింది. 1952 నుంచి రచనా వ్యాసంగంలో తీరిక లేకుండా గడిపారు. భర్త చందూర్‌ను ఎప్పుడూ "మామయ్య"గానే సంబోధించే మాలతి అన్యోన్య దాంపత్యలో ఆనందాన్ని పొందారు. సంతానం లేని మాలతీ, చందూర్ దంపతులు రచనలే తమ సంతానంగా, సాహితీ ప్రియులే బంధువులుగా గడిపారు. మద్రాసులో తెలుగు సాహితీ సంస్థలకూ, సామాజిక ప్రముఖులకూ పెద్ద దిక్కుగా నిలిచారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ స్థాపించిన 'ఆంధ్ర మహిళా సభ' నిర్వహణలో, అభివృద్ధిలో దంపతులు ప్రధాన పాత్రలు పోషించారు. 1950లలో 'ఆంధ్రప్రభ' వారపత్రికలో 'ప్రమదావనం' పేరిట స్త్రీల కోసం ప్రత్యేకంగా మాలతీ చందూర్‌తో కాలమ్ ప్రారంభించారు. ప్రమదావనం ద్వారా దశాబ్దాల కాలంగా పాఠకులతో ప్రశ్నలు, జవాబులు శీర్షికను విజయ వంతంగా నడుపుతూ, తెలుగు కాలమిస్టుల చరిత్రలో మాలతీ చందూర్ ఓ అరుదైన ఘనత సాధించారు. ఆ శీర్షికలో వంటలు, వార్పులే కాకుండా ఇంగ్లీషు నవలలను పరిచయం చెయ్యటం, విదేశాలలో తిరిగి వచ్చిన వారి చేత వారి అనుభవాలు రాయించటం మొదలైనవి చేశారు. ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే వారు. ఎప్పుడూ వంటింటికి దూరంగానే గడిపిన మాలతీ చందూర్ రాసిన 'వంటలు – పిండి వంటలు' రచన తెలుగునాట ఎంతో ప్రసిద్ధం. వంటల పుస్తకాలు కొత్తగా పెళ్ళయిన అమ్మాయిలకు ఉపయోగకరంగా ఉండేవి. మాలతీ చందూర్ రాసే "జవాబులు" ఆడవారితో పాటు మగవారు కూడా చదివేవారు. 'జవాబులు' శీర్షిక పేజీలను వారపత్రిక నుండి చించి, పుస్తకాలుగా బైండింగులు చేసి, చాలామంది అపురూపంగా దాచుకొనేవారు. స్వాతి' మాస పత్రిక ప్రారంభ రోజుల నుండి మూడు దశాబ్దాల పైచిలుకుగా 'పాత కెరటాలు' శీర్షిక నిర్వహించారు.

చంపకం – చెద పురుగులు' (1955 సెప్టెంబర్ లో ప్రథమ ముద్రణ) తో ప్రారంభించి, దాదాపు 150కి పైగా కథలు ఆమె రాశారు. మహిళా ప్రధాన నవలలు రాయటమే కాక 300 కు పైగా రచనలను తెలుగులోకి అనువదించారు. ఇవి 'పాత కెరటాలు' శీర్షికన స్వాతి మాసపత్రికలో ప్రచురించారు. నవలా రచయిత్రిగా, మహిళా కాలమిస్టుగా అనేక పురస్కారాలు అందుకొన్నది. 70వ దశకములో కేంద్ర సెన్సారు బోర్డు సభ్యురాలిగా పనిచేశారు. అందుకోసం తమిళ తమిళ భాష నేర్చుకుని, రెండేళ్లకే అనువాదాలు ప్రారంభించి, ప్రముఖ తమిళ రచయితలు శివశంకరి, జయకాంతన్, ఎన్.ఎ.పార్థసారథి, పుళమై పిత్తన్, సుజాత, కలైంజర్ కరుణానిధి తదితరులు చేసిన తమిళ రచనలను ఆమె తెలుగులోకి అనువదించారు. భారత స్వాతంత్ర్య సమర కాలంలో జరిగిన ప్రసిద్ధ చీరాల – పేరాల ఉద్యమ నేపథ్యంతో 'వనిత' మాసపత్రికలో ఆమె రాసిన 'హృదయ నేత్రి' నవలకు 1990వ దశకం తొలి రోజుల్లో కలకత్తాలోని 'భారతీయ భాషా పరిషత్' వారి ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డు వరించింది. కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు లభించింది. పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను పొందారు. 2013 ఆగస్టు 21 న చెన్నైలో మాలతీ కన్ను మూసారు. మృతి చెందదానికి ముందు క్యాన్సర్ వ్యాధి గ్రస్తులయ్యారు. మెడికల్ కాలేజీకి ఆమె శరీర దానం చేశారు.

# ఒంగోలులో జరిగే సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు

# ఆగస్టు 23 నుంచి 25 వరకు జయప్రదం చేయండి,

**– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు**




మన గళండోన్ పట్టణంలోని స్థానిక నక్కి రామన్న భవనం లో విలేకరుల సమావేశంలో , రామాంజనేయులు మాట్లాడుతూ ఉత్సాహ పూరిత వాతావరణంలో 26 జిల్లాల మహాసభలు పూర్తిచేసుకుని 20వ తేదీ నుండి ఒంగోలు నగరంలో సాంస్కృతిక కార్యక్రమాలు కళారూపాలు 1000మంది డప్పు కళాకారులు 100 కళారూపాలు 1000 మంది ప్రతి నిధుల 23న వేలాది మందితో భారీ ప్రదర్శన బహిరంగ సభ సభ అధ్యక్షులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, రామకృష్ణ గారు బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, డి రాజా గారు ,సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ గారు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు, కూనంనేని ,సాంబశివరావు గారు హాజరవుతున్నట్లు తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇవ్వడం అంటే చాలా సిగ్గుచేటు అన్నారు బిజెపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్న ఏపీకి ప్రత్యేక హెూదా వెనకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని తిరుపతి వెంకన్న సాక్షిగా అమలు చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రజల్ని ముంచిన బిజెపి ప్రభుత్వానికి ఉపరాష్ట్రపతి ఎన్నికలకు మద్దతు తెలపడంరాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టడమని వారున్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దొంగ ఓట్లతో అధికారం చేపట్టడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపైన ఒంగోలులో జరిగేరాష్ట్ర మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొంది స్తామన్నారు. ఈ కార్యక్రమం లో సి పిఐ పట్టణ కార్యదర్శి మోటా రాముడు సిపిఐ మండల కార్యదర్శి నారాయణ సిపిఐ నాయకులు నాగరాజు రంగస్వామి పాల్గొన్నారు

## ఆర్డిటి వారు నిర్మించిన చెక్ డ్యామ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి





మన గళండోన్ నియోజకవర్గ తిరునంపల్లి గ్రామంలో వారు నిర్మించిన చెక్‌డ్యాంను ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు %=ఖ% ప్రతినిధులు, ఫారెస్ట్ శాఖ అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చెక్‌డ్యాం ప్రస్తుత పరిస్థితిని సమీక్షిస్తూ, దానిని మరింత విస్తరించడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మరియు ఫారెస్ట్ సిబ్బందికి సూచించారు. చెక్‌డ్యాం విస్తరణ వలన భూగర్భజలాలు పెరుగుతాయని, వ్యవసాయం మరియు పశుపోషణకు ఉపయోగకరంగా మారుతుందని ఎమ్మెల్యే అన్నారు. అలాగే గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గారు భరోసా ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే గారు సూచించారు.

## సోలార్ కు కేటాయించిన భూములను పరిశీలించిన జేసీ



మనగళం, గడివేముల: గడివేముల మండలం గని గ్రామం నందు గతంలో సర్వే నెం. 748%ూ%లో 599.60 ఎకరాలను ఏపీ ఎస్పీసీఎల్ సోలార్ కు కేటాయించడం జరిగింది. ఈ భూమిని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేటాయించిన భూముల మ్యాపులను, సరిహద్దులను పరిశీలించారు. సోలార్ కు కేటాయించిన భూమికి సంబంధించిన పలు అంశాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, వి. ఆర్.ఓ, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ జయంతి

మనగళం, కర్నూలు సిటీ : బహుజనులకు విద్య అందుబాటులో లేని సమయంలో విద్య కోసం పోరాడిన మహనీయులు నారాయణ అని యస్సీ, యస్టీ, బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక బి క్యాంపు నందలి ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో సామాజిక సంఘసంస్కర్త నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ ,దేవి బాయి పాల్గొన్నారు.

# తొలగించిన దివ్యాంగుల పింఛన్లను పునరుద్ధరించాలి




మనగళం, వెల్దుర్తి : వెల్దుర్తి మండలం లో 150 మంది వికలాంగుల పింఛన్లను తొలగించడం సమంజసం కాదని, వెంటనే పునరుద్ధరించాలని సీపీఎం నాయకులు నగేష్, రాజు డిమాండ్ చేశారు. కూటమి సర్కార్ ఉద్దేశ పూర్వకంగానే దివ్యాంగులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. వెల్దుర్తి మండలంలో 150, కర్నూలు జిల్లా వ్యాప్తంగా 5,250 పెన్షన్లను తొలగించడం అంటే వికలాంగుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఏమిటో అర్థం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా ముఖ్యంగా వెల్దుర్తి మండలంలో 70 నుండి 80 శాతం అంగవైకల్యంతో ఉన్న వారి పెన్షన్లు సహితం తొలగించారని తెలిపారు. ఇదే విషయాన్ని అంగవైకల్యం తో బాధపడుతున్న వికలాంగులు ఎంపీడీవోల దృష్టికి తీసుకెళ్తే సదరం సర్టిఫికెట్లో అంగవైకల్య శాతం ఎక్కువ ఉన్నట్లు తీసుకువస్తే పెన్షన్ను పునరుద్ధరిస్తామని చెప్పుతున్నారు. ఇప్పటికే డాక్టర్ సర్టిఫికెట్లతో పెన్షన్ పొందిన వికలాంగులకు మళ్లీ సర్టిఫికెట్లు తెచ్చుకోండి అని డాక్టర్ల చుట్టూ, సదరము క్యాంపుల చుట్టూ తిప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నిజంగా అనర్హులు ఎవరైనా ఉంటే ప్రభుత్వమే నేరుగా ఆయా మండలాల్లో క్యాంపులు పెట్టి వారి అంగవైకల్య శాతాన్ని నిజాయితీగా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. అనర్హులు అని తేలుతే తర్వాత తొలగించాలి తప్ప ముందు పెన్షన్లు తొలగించి ఆ తర్వాత మీ అంగవైకల్య శాతం ఎక్కువ ఉన్నట్టు నిరూపించుకోండి లేదా పెన్షన్ వదులుకోండి అన్నట్లు ప్రభుత్వ అధికారుల వైఖరి, ప్రభుత్వ వైఖరి ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలి అంటే బడా కార్పొరేట్లకు, మంత్రుల యొక్క విలాసాలకు పెట్టే ఖర్చు తగ్గించుకోవాలి తప్ప వికలాంగుల పెన్షన్లను తొలగించడం సిగ్గుమాలిన చర్య అని తెలిపారు. వెంటనే తొలగించిన వికలాంగ పెన్షన్లను పునరుద్ధరించాలని, లేదంటే వికలాంగులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాల ముందు కూర్చోవలసి వస్తుందని హెచ్చరించారు. సమావేశం లో నాయకులు మళ్ళీ, సుధాకర్ పాల్గొన్నారు.

## ఈరన్నస్వామిని దర్శించుకున్న టీజీ దంపతులు



మనగళం, ఉరుకుంద : ఉరుకుంద ఈరన్న స్వామిని బుధవారం మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు దర్శించుకున్నారు. ఉరుకుందకు వచ్చిన టీజీ దంపతులకు బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. టీజీ వెంకటేష్ దంపతులను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, కౌతాళం మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు

**– మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

మనగళం, శ్రీశైలం : గిరిజను అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. శ్రీశైలం లో "గిరిజన బహుళ ప్రయోజన మార్కెటింగ్ కేంద్రం" భవనం నిర్మాణానికి ఎమ్మెల్యేలు బుడ్డా రాజాశేఖర రెడ్డి, జయ సూర్యతో కలిసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గిరిజనుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ "గిరిజన బహుళ ప్రయోజన మార్కెటింగ్ కేంద్రం" గిరిజన సమాజానికి ఒక పెద్ద వరం అవుతుందన్నారు. ఈ కేంద్రం పూర్తవుతే.. శ్రీశైలంతోపాటు పరిసర ప్రాంతాల గిరిజన సమాజానికి సామాజిక – ఆర్థిక అభివృద్ధిలో కొత్త దిశ లభిస్తుంది. గిరిజనులు ఉత్పత్తి చేసే వ్యవసాయ పంటలు, వనరులు, వనజన్య ఉత్పత్తులు, హస్తకళలు, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌కు చేరవేసే వేదికగా ఇది పనిచేస్తుందన్నారు. గిరిజనులు మధ్యవర్తుల అవలంబన లేకుండా తగిన ధరకు తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం కలుగుతుంది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, గిరిజన యువతకు వ్యాపార అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కేంద్రాలు మరిన్ని ప్రాంతాల్లో స్థాపించి, గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ నల్లమల అడవుల్లో నివసిస్తున్న చెంచు గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను అందిపుచ్చుకొని చెంచులు అందరు అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# కంగనాకు ధన్యవాదాలు

మనగళం, నెట్ వర్క్ : న్యూ ఢిల్లీలో రాష్ట్ర సేవికా సమితి'మహిళా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి హాజరయ్యారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం కల్పించిన సహచర లోక సభ సభ్యురాలు కంగనా రౌత్ కు ఈ సందర్భంగా బైరెడ్డి శబరి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి హుండీల లెక్కింపు

మనగళం శ్రీశైలం బీ ఈ రోజు (20.08.2025) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.4,51,62,522 /- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 27 రోజులలో (24.07.2025 నుండి 19.08.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 164 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 5 కేజీల 840 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 598 %-% యుఎస్ఏ డాలర్లు, 100 - న్యూజిలాండ్ డాలర్లు, 100- సింగపూర్ డాలర్లు, 10 %-% ఇంగ్లాండు ఫౌండ్స్, 100 - ఈరోస్, 300- ఓమన్ బైసా, 20- కెనడా డాలర్లు, 1- కువైట్ దినార్, 115- సౌదీ అరేబియా రియాల్స్, 102 కత్తార్ రియాల్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (20.08.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. వారికి కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.



# శనగల బసవన్నకి విశేషపూజలు

మనగళం శ్రీశైలం : ఈ రోజు (20.08.2025) మధ్యాహ్నాన్నానికి త్రయోదశి ఘడియలు రావడంతో నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతోంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశి రోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 28 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుండి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతన వస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.



# బేడ బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చండి

మనగళం, నెట్ వర్క్ : న్యూ ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లోని "బెడ బుడగ జంగం కమ్యూనిటీని షెడ్యూల్డ్ కాస్ట్ జాబితాలో చేర్చే ప్రతిపాదనపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సిఫారసు చేసిందని, ఈ ప్రతిపాదన ఆమోదం లభిస్తే, చాలా కాలంగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న ఈ వెనుకబడిన వర్గానికి న్యాయం జరుగుతుందని మంత్రికి వివరించారు.



# చిన్నారులు మృతిపై విచారం వ్యక్తం చేసిన మంత్రి బీసీ

మనగళం, బనగానపల్లె : కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో నీటి కుంటలో మునిగి 6 గురు చిన్నారులు మృత్యువాత పడటం అత్యంత దురదృష్టకరమని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. చిన్నారుల అకాల మరణం తీవ్రంగా కలచివేసిందన్నారు. తల్లిదండ్రులు, తమ బిడ్డల కదలికలను ఒక కంట కనిపెడుతూ, జాగురతతో ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (20.08.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.



# కోడుమూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గా ఎల్లప్ప నాయుడు

మన గళం కోడుమూరు: కోడుమూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గా బోయ పొట్టెన్న గారి ఎల్లప్ప నాయుడును కూటమి ప్రభుత్వం నియమించింది ఈ నియామకంపై మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కూటమి విజయం కోసం ఎల్లప్ప నాయుడు చేసిన కృషిని స్థానిక నాయకులు ప్రశంసించారు. తమకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కేడీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి కృతజ్ఞతలు తెలిపారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# వికలాంగుల పింఛన్లను తొలగించడం దారుణం

మనగళం, నందికొట్కూరు : మిడుతూరు మండలం అలగనూరు గ్రామ కాపురస్తులు, వికలాంగులైన గొల్ల రవణమ్మ, గొల్ల పెద్ద మద్దిలేటి, గొల్ల మద్దమ్మ, గొల్ల నడిపి మద్దిలేటి పింఛన్ తొలగింపుపై ఆ గ్రామంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నలుగురికి 100% వికలాంగులుగా గుర్తించి అధికారులు 2011లో వికలాంగుల సర్టిఫికెట్, ఐడెంటి కార్డు కూడా మంజూరు చేయడం జరిగింది. అప్పటినుండి కేవలం నెలకు రూ. 200 నుండి రూ. 6,000 పింఛన్లు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వారు ఆరోగ్య పింఛన్లను మరియు వికలాంగుల పింఛన్లను వెరిఫికేషన్ రి అసెస్మెంట్ కొరకు ఆదేశాలు జారీ చేశార. అలాగే వికలాంగుల పింఛన్లను ప్రత్యేక వైద్య బృందాల ద్వారా ఆసుపత్రి నందు పున పరిశీలన పేరుతో 100% కలిగిన వికలాంగుల సర్టిఫికెట్లను గాలికి వదిలి తూతూ మంత్రంగా వైద్య పరీక్షలు నిర్వహించి కేవలం 40 శాతం మాత్రమే ఉన్నట్టు నిర్ధారణ చేశారు. దీంతో తమకు రూ. 6వేలు పింఛను రాకుండా అన్యాయం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులైన గొల్ల రమణమ్మ, గొల్ల పెద్ద మద్దిలేటి, గొల్ల మద్దమ్మ, గొల్ల నడిపి మద్దిలేటి ప్రక్కన మనిషి లేకుండా కాలకృత్యాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి. అయినా కూటమి సర్కార్ వీరికి పింఛన్ తొలగించిందని అలగనూరు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరు అర్హులైనందున రూ. 6 వేలు




అందించేలా నంద్యాల జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గిత్త జయసూర్య చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు బాధితులతోపాటు అలగనూరు గ్రామస్తులు.

# రక్ష,నోబుల్ హాస్పిటల్ ల గుర్తింపులు రద్దు చేయాలి

మనగళం, కర్నూలు సిటీ : ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన రక్షా హాస్పిటల్ , అదేవిధంగా నిర్లక్ష్యం వైద్యంతో గర్భిణీ స్త్రీ మృతికి కారణమైన నోబుల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గుర్తింపును రద్దు చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డీఎం అండ్ హెచ్ ఓ కార్యాలయ ఏవో అరుణ కుమారికి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న మాట్లాడుతూ కర్నూల్ నగరం కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న రక్ష హాస్పిటల్ లో డబ్బుకు ఆశపడి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లింగ నిర్ధారణ పరీక్ష చేసి ఒక నిండి గర్భిణీ ప్రాణాలు పోవడానికి కారణమయ్యారని ఆరోపించారు. రక్ష హాస్పిటల్ లపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అదేవిధంగా ఎన్ ఆర్ పేట లోని నోబుల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో డెలివరీ కోసం వచ్చిన ఒక మహిళకు వైద్యుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఈ సంఘటన పైన సమగ్ర విచారణ జరిపించి నోబుల్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కర్నూల్ నగరం నడిబొడ్డున ఎంహెచ్ హాస్పిటల్ పేరుతో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే



సర్జరీలు సైతం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించి వీటి పైన సమగ్ర విచారణ జరిపించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రామంజి గౌడ్, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు అభిషేక్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు లో జరిగే రాష్ట్ర 28 వ మహాసభలని జయప్రదం చేయండి

మన గళం కోడుమూరు: దేశ సమైక్యత, సమగ్రత కోసం భారత కమ్యూనిస్ట్ పార్టీ కృషి చేస్తుందని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి శేషుకుమార్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు బుగిడే మాధవస్వామి, ఎఐటియు సి కార్యదర్శి చిన్నరాముడు హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు విశ్వనాధ్, బజారి, ఆటో యూనియన్ నాయకులు మధు అన్నారు. ఈనెల 23 న ఒంగోలు లో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభ ల గోడ పత్రికను వారు స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రంగస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23 న ఒంగోలు లో జరిగే రాష్ట్ర మహాసభ ల సందర్బంగా జరిగే ప్రదర్శనలో వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ 1995 డిసెంబర్ 26 కన్పూర్ లో జన్మించి నేడు దేశ వ్యాప్తంగా శాకోపశకాలుగా అవతరం చెందిందన్నారు దేశ సమైగ్రత, సమైక్యత శాంతి కోసం నిరంతరం సిపిఐ పార్టీ పని చేసిందాన్నారు. దేశ విచ్చిన్నంకోసం పనిచేసే సంఘ విద్రోహ శక్తులను ఆరాచ కాలను ఎక్కడికక్కడ వ్యతిరేకిస్తుందన్నారు. దేశంలోని బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, దేశ స్వతంత్రం కోసం ఊరికొయ్యలను ముద్దాడిన,అరెస్ట్ లకు వెనుకాడాక ప్రాణాలర్పించిన ఏకైక కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ అన్నారు. అలాంటి సిపిఐ పార్టీ 100 సంవత్సరాల్లో పెతందార్లకి, భూస్వాములకు వ్యతిరేకంగా భూమి కోసం బుక్తి కోసం,సామజిక న్యాయంకోసం, దున్నే వాడిదే భూమని నినదించిన పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. పెత్తంధార్లకి,భూస్వామిలకు, ప్యాక్షన్, అసంగీక, రైతు, వ్యవసాయ, మహిళా, విద్యార్థి, యువజన, ప్రజానాట్య మండలి వంటి కార్యక్రమాల ద్వారా ఎన్నో పోరాటాలను సిపిఐ నిర్వహించిందన్నారు. అవినీతికి, అసమానతలకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ దేశంలో ఎన్నో పోరాటాలను నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐ పార్టీ కే దక్కిందంన్నారు. ప్రజలకోసం, కార్మికులకోసం ఎన్నో నిరంతర పోరాటాలు చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందన్నారు. దేశంలో ఉపాధి హామీ పథకానికి వూపిరి అందించి సాధించిన ఘనత భారత కమ్యూనిస్ట్ పార్టీ కే దక్కిందన్నారు. యూపీఐ ప్రభుత్వం లో ని కమ్యూనిస్ట్ పార్టీ 64 మంది పార్లమెంట్ సభ్యులుగా కేంద్ర హోం మంత్రి గాకా ఇంద్రజిత్ గుప్తా,కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగా చతురస్రానన్ మిశ్రా పనిచేశారు. అటువంటి సందర్బంలో ఎన్నో ఏళ్లుగా పనైనా చూపండి, తిండైనా




పెట్టందని సిపిఐ పోరాడిన ఫలితంగానే నాడుపార్లమెంట్ లో ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి బిల్లు పాస్ చేయించిన ఘనత కమ్యూనిస్ట్ లకు దక్కిందన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ నాయకులుకార్మికులు కోసం, కర్శకులకోసం ఎన్నో పోరాటాలు చేసి సాధించికున్న జిఓలు నేడు బీజేపీ ప్రభుత్వం కలరస్తున్నదని వారు విమర్శించారు. అదే విధంగా నేడు ట్రంప్టారీఫ్ లు,భరత్ వ్యతిరేక విధానాలపై పోరాడ వలసిన ఆవశ్యకత ఏర్పడిందాన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని పోరాడేందుకు భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర శాఖ ఒంగోలు లో ఈ నెల 20 నుండి 25 వరకు రాష్ట్ర మహాసభలకు సమయాత్తమైందని 23 న ఒంగోలులో జరిగే భారీ భాహిరంగ సభకు కర్నూలు జిల్లా కోడుమూరు నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో, సిపిఐ నాయకులు బాబురావు, హనుమంత్, ఇంద్రజిత్ గుప్తా నగర్ నాయకులు వెంకటరాముడు, చేనేత అధ్యక్షులు మహబూబ్ భాష,ఆటో యూనియన్ నాయకులు చిన్న,హమాలీ సంఘం నాయకులు, బజారి, శంకర్, మద్ది, వెంకటస్వామి, నాగేష్ మణి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సమైక్య





మనగళం, ఈరోజు ప్రగతి మండల వికలాంగుల సమైక్య ఆధ్వర్యంలో ప్రభుత్వము రీ వెరిఫికేషన్ చేసినటువంటి సర్టిఫికెట్లలో క్రిష్ణగిరి మండలం మొత్తం 250 వికలాంగులకు ఫించనులను పింఛన్లను ఈ ప్రభుత్వం అనర్హులుగా గుర్తించి తొలగించడమైనది దీనికి సంబంధించి ఈరోజు క్రిష్ణగిరి మండలం ఎంపీడీవో ఆఫీసు నందు తొలగించబడిన వికలాంగులకు ఇచ్చినటువంటి నోటీసులు వారి ఆధార్ కార్డు సదరం సర్టిఫికెట్ అన్ని కలిపి క్రిష్ణగిరి మండల ఎంపీడీవో గారికి విన్నవించి ఈ నోటీసులను ఇచ్చి వారికి తగు న్యాయం చేయాలని మరియు రీ వెరిఫికేషన్ చేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో ప్రగతి మండల వికలాంగుల సమైక్య అధ్యక్షులు కురవ రాజేంద్ర, సెక్రెడ్ సిబ్బంది వి రేసమ్మ అంపయ్య రంగడు మద్దయ్య రాజయ్య, మహేశ్వరి, అనుష, తదితర వికలాంగులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్




మనగళం, నంద్యాల: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.... ఎస్సీ ఎస్టీ ల పై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అణగారిన వర్గాలలో జరుగుతున్న అన్యాయాలపై రాజ్యాంగ విలువలు, హక్కులను కాపాడేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఎస్సీ ఎస్టీ ల గ్రామాల వివరాలు సేకరించి అక్కడ జరుగుతున్న అన్యాయాలపై ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు.

జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాలోనిపోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, డీఎస్పీలు, డివిఎంసి సభ్యులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జైలును తనిఖీ చేసిన జడ్జి




మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి బుధవారం పురుషుల కేంద్ర కారాగారం, మహిళా కారాగారాని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి “జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్” గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జైలు లలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు. ఖైదీలకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైదీ లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైదీలను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో జైలు అధికారులు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ న్యాయ వాది శివరాం మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# 30న విజయవాడలో బహిరంగ సభ

మనగళం, కర్నూలు సిటీ : విజయవాడలో సంచార జాతుల విముక్తి కోసం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీ నాయుడు తెలిపారు. బీజేపీ కర్నూలు జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సంచార, అర్ధ సంచార విముక్త జాతుల విముక్తి దినోత్సవం సందర్భంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో సంచార జాతుల పాత్ర ఎంతో ఉందని, సమాచారాన్ని అన్ని రాష్ట్రాలకు వారు చేరవేసేవారన్నారు. అలాంటి వారి అభివృద్ధి ని పాలకులు మరిచారని, అందువల్ల బీజేపీ వారి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని మురళీ నాయుడు తెలిపారు. ఈబహిరంగ సభలో సంచార జాతుల సమస్యలు వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల పై చర్చించనున్నట్లు తెలిపారు.

## హెల్మెట్ ధరించకుండా మోటార్ వాహనాలు నడుపుచున్న ఎనిమిది మందికి జరిమానా



మనగళం, క్రిష్ణగిరి మండల ప్రజలకు తెలియజేయడమేమనగా మోటార్ వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తలకు హెల్మెట్ ధరించవలెను లేనిచో 1035/- లు జరిమానా విధించబడును. ఈరోజు అనగా 20.08.2025వ తేదీ క్రిష్ణగిరి గ్రామ శివారులో వెల్దుర్తి పోవు రోడ్డు నందు వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేసి హెల్మెట్ ధరించకుండా మోటార్ వాహనాలు నడుపుచున్న ఎనిమిది మందికి, తలా %=o%.1035/- చొప్పున మొత్తం %=o%.8280/- రూపాయలు జరిమాన విధించడం అయినది. కావున ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల కు గురి కాకుండా జాగ్రత్త వహించవలనని మండల ప్రజలకు మనవి మరియు హెచ్చరిక.

